# Official Spokesperson's response to a media query regarding abduction of Sikh community leader in Paktia, Afghanistan

June 22, 2020

# ఆఫ్ఘనిస్థాన్‌లోని పక్తియాలో సిక్కు వర్గం నాయకుడి అపహరణ గురించి మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

జూన్ 22, 2020

**ఆఫ్ఘనిస్థాన్‌లోని పక్తియాలో సిక్కు వర్గం నాయకుడి అపహరణ గురించి మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అనురాగ్ శ్రీవాస్తవ ఈ విధంగా పేర్కొన్నారు:**

"ఆఫ్ఘనిస్థాన్‌లో హిందూ మరియు సిక్కు వర్గానికి చెందిన నాయకుడు శ్రీ నేదాన్ సింగ్‌ను ఉగ్రవాదులు అపహరించడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.

ఉగ్రవాదులు తమకు విదేశాల నుంచి మద్దతు ఇస్తున్న వారి ఆదేశాల మేరకు మైనారిటీ వర్గాలకు చెందిన సభ్యులను లక్ష్యంగా చేసుకోవడం అలాగే హింసించడం అనేది తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్న అంశం.

ఆఫ్ఘనిస్థాన్‌లోని మైనారిటీ వర్గాల రక్షణ, భద్రత మరియు శ్రేయస్సుకు భరోసా కల్పించడం కోసం ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వంతో భారత్ సన్నిహితంగా మెలుగుతోంది. శ్రీ నేదాన్ సింగ్ సురక్షితంగా మరియు త్వరగా విడుదలయ్యేందుకు ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని మేము భావిస్తున్నాం."

**న్యూఢిల్లీ**
**జూన్ 22, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.